సంగ్రహణాత్మక మదింపు -1-2016-2017

సాంఘిక శాస్త్రం

(తెలుగు మీడియం )

పార్టు-బి

తరగతి:6 (మార్కులు:20) (సమయం30 ని;లు)

★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★

14.సి

15.బి

16.బి

17.సి

18.డి

19.సి

20.డి

21.ఎ

22.ఎ

23.సి.

24.సి

25.సి

26.ఎ

27.ఎ

28.సి

29.సి

30.సి

31.ఎ

32.ఎ

33.డి

సంగ్రహణాత్మక మదింపు -1(2016-17)

సాంఘిక శాస్త్రం

(తెలుగు మీడియం )

పార్టు-ఏ&బి

తరగతి:6 (గరిష్ట మార్కులు:80) (సమయం:2.45 ని;లు)

★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★

సెక్షన్ –I

సూచన: 1.క్రింది అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

2.ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు 4×2=8

1.ఆది మానవులు వాడిన పనిముట్లను,నవీన పనిముట్లతో పోల్చండి?

జ.

| ఆదిమానవుల-రాతి పనిముట్లు | నవీన పనిముట్లు |
|---|---|
| 1.పురాతనకాలంలో పనిముట్లను రాతితో తయారు చేసేవారు. | 1.ఆధునిక కాలంలో పనిముట్లను లోహంతో తయారు చేస్తున్నారు |
| 2.ఇవి అంత నాణ్యంగా ఉండవు | 2.ఇవి ఎక్కువ నాణ్యత ను కలిగి ఉంటాయి. |
| 3.వీటి సహాయంతో వ్యవసాయ పనులు చేయడం కష్టం. | 3.వీటి సహాయంతో వ్యవసాయ పనులను సులభంగా చేయవచ్చు. |
| 4.వీటి సహాయంతో పని చేయడానికి ఎక్కువ బలాన్ని ఉపయోగించాలి. | 4.వీటిని తక్కువ శ్రమతో ఉపయోగించవచ్చు. |

ప్రతి పాయింటుకు 1/2 మార్కు.

(నోట్:పై ప్రశ్నకు అనేక పాయింట్లతో సమాధానం వ్రాయవచ్చును.విద్యార్థులు వ్రాసే ఏ ఇతర సరి అయిన జవాబునైనా పరిగణనలోకి తీసుకుని మార్కులు ఇవ్వగలరు)

2.90 డిగ్రీల ఉత్తర అక్షాంశం ...........

90 డిగ్రీల దక్షిణ అక్షాంశం ..........

జ. 90 డిగ్రీల ఉత్తర అక్షాంశం (ఉత్తర ధృవం)

90 డిగ్రీల దక్షిణ అక్షాంశం (దక్షిణ ధృవం )

ప్రతి పాయింటుకు 1 మార్కు.

3.వేటాడిన జంతువులకు ఆదిమానవులు,పండిన పంటకు నేటి మానవులు కృతజ్ఞతలు తెలపడాన్ని నీవు ఏవిధంగా ప్రశంసిస్తావు ?

జ. 1.జంతువులకు ఆదిమానవులు,నేటి మానవులు కృతజ్ఞతలు తెలపడాన్ని నేను ప్రశంసిస్తాను.

2.ఎందుకంటే ఆదిమానవులు తమకు ఆహారం సమకూర్చే జంతువులు,నదులు,పర్వతాలను పూజించేవారు.

3.నేటి కాలంలో కూడా మనం పంట పొలాలలో పనులు ప్రారంభించే సమయంలో పూజలు చేస్తున్నాము.

4.అనేక రకాలు అయిన పండుగలు,ఆచారాలు పంటలతో ముడిపడి ఉన్నాయనే విషయం మనకు

తెలిసిందే కదా.

ప్రతి పాయింటుకు 1/2 మార్కు.

(నోట్:పై ప్రశ్నకు అనేక పాయింట్లతో సమాధానం వ్రాయవచ్చును.విద్యార్థులు వ్రాసే ఏ ఇతర సరి అయిన జవాబునైనా పరిగణనలోకి తీసుకుని మార్కులు ఇవ్వగలరు)

4.ఆదిమానవులు ధాన్యాన్ని నిల్వ చేసిన విధానంలో నీకు ఆశ్చర్యం కలిగించిన అంశం ఏమిటి?ఎందుకు?

జ.1.పురావస్తు శాఖవారు తవ్విన త్రవ్వకాలలో నాటి మానవులు ఉపయోగించిన కుండలను కనుగొన్నారు .

2.ఈ కుండలను నాటి మానవులు ఆహారాన్ని నిల్వ చేసుకోవడానికి ఉపయోగించారు అనే విషయం నాకు చాలా ఆశ్చర్యాన్ని కలిగించింది.

ప్రతి పాయింటుకు 1మార్కు.

(నోట్: విద్యార్థులు వ్రాసే ఏ ఇతర సరి అయిన సమాధానానికైనా మార్కులు ఇవ్వగలరు).

## సెక్షన్-2

సూచన: 1.క్రింది అన్ని ప్రశ్నలకు సమాధానములను వ్రాయండి.

2.ప్రతి ప్రశ్నకు 4 మార్కులు 5×4=20

5.అక్షాంశ,రేఖాంశాల వలన ఉపయోగాలు ఏమిటి?

జ.1.అక్షాంశ,రేఖాంశాలు కలిసి గ్లోబును ఒక వల లాగ కప్పి ఉంచుతాయి.

2.ఇవి ఒక ప్రాంతాన్ని సులభంగా గుర్తించడానికి ఉపయోగపడతాయి.

3.ఒక ప్రాంతం యొక్క అక్షాంశం,రేఖాంశం తెలిస్తే గ్లోబు పై ఒక ప్రాంతాన్ని సులభంగా గుర్తించవచ్చు.

4.అక్షాంశాల వలన వివిధ ప్రదేశాల యొక్క శీతోష్ణస్థితి తెలుస్తుంది.

5.రేఖాంశాల వలన వివిధ ప్రదేశాలలోని సమయాన్ని తెలుసుకోవచ్చు.

ఏవైనా నాలుగు పాయింట్లుప్రతీ పాయింటుకు 1 మార్కు.

(నోట్: విద్యార్థులు వ్రాసే ఏ ఇతర సరి అయిన సమాధానానికైనా మార్కులు ఇవ్వగలరు).

6.భూమిపై ఉన్న వాస్తవ దూరాన్ని మాన చిత్రంలో ఎందుకు తగ్గించాలి?

జ.1.భూమి పై ఉన్న ఒక ప్రదేశం యొక్క మొత్తమును ఒక కాగితంపై చూపించ లేము.

2.అలా చూపించాలి అంటే మనకు చాలా పెద్ద కాగితం కావాలి.

3.అందువలన భూమిపై ఉన్న ఒక ప్రదేశమును మాన చిత్రంలో చూపాలి అంటే వాస్తవ దూరాన్ని తగ్గించి చూపాలి.

4.వాస్తవ దూరాన్ని తగ్గించి చూపడానికి స్కేలు ఉపయోగపడుతుంది.

ప్రతీ పాయింటుకుమార్కు.

(నోట్: విద్యార్థులు వ్రాసే ఏ ఇతర సరి అయిన సమాధానానికైనా మార్కులు ఇవ్వగలరు).

7.చేతి వృత్తుల వారికి ప్రభుత్వం సహాయ సహకారాలు అవసరం అని నీవు ఎట్లు చెప్పగలవు?

జ.1.ప్రస్తుత కాలంలో చేతి వృత్తి కళాకారులు తయారు చేసిన వస్తువులకు సరి అయిన ఆదరణ లేదు.

2.యంత్రాలతో తయారు చేసిన వస్తువులతో పోలిస్తే వీటి యొక్క ధర అధికం.

3.బ్యాంకులు వీరికి రుణ సదుపాయం కలగచేయడంలో పెద్దగా ఆసక్తిని చూపడం లేదు.

4.పై కారణాల వలన చేతి వృత్తులు కనుమరుగు అవుతున్నాయి.

5.కాబట్టి ప్రభుత్వం చేనేత వృత్తుల వారికి సహాయం అందించడం అవసరం అని నేను భావిస్తున్నాను.

ప్రతి పాయింటుకు 1 మార్కు.

(నోట్:పై ప్రశ్నకు అనేక పాయింట్లతో సమాధానం వ్రాయవచ్చును.విద్యార్థులు వ్రాసే ఏ ఇతర సరి అయిన జవాబునైనా పరిగణనలోకి తీసుకుని మార్కులు ఇవ్వగలరు)

8.క్రింది పట్టిక ఆధారంగా దిగువ ప్రశ్నలకు సమాధానములు ఇవ్వండి.

| క్రమ సంఖ్య | ఖండం | ప్రాముఖ్యత |
|---|---|---|
| 1 | ఆసియా | పెద్ద ఖండం |
| 2 | ఆఫ్రికా | రెండవ అతిపెద్ద ఖండం |
| 3. | ఐరోపా | రెండవ అతి చిన్న ఖండం |
| 4. | అంటార్కిటికా | మంచుతో కప్పబడిన ఖండం |

1.భారత దేశం ఏ ఖండం లో కలదు?

జ.ఆసియా ఖండం

2.దక్షిణార్ధ గోళంలో మంచుతో కప్పబడిన ఖండం ఏది?

జ.అంటార్కిటికా ప్రతి పాయింటుకు 1 మార్కు.

8.డెల్టా ప్రాంతాలలో జనసాంద్రత ఎక్కువగా ఉండడానికి గల కారణాలు ఏమిటి?

జ. 1.నేల ఉపరితలం సమతలంగా ఉంటుంది.

2.నదులు ఎక్కువగా ప్రవహిస్తాయి.

3.నదుల ప్రవాహంతో వచ్చే ఒండ్రు మట్టి ఇక్కడ నిక్షేపించబడుతుంది.

4.ఈ ఒండ్రు మట్టి ఎంతో సారవంతంగా ఉంటుంది.

5.సారవంతం అయిన ఈ నేలలో పంటలు అధికంగా పండుతాయి.

6.సమతలంగా ఉండే నేలలు గృహ నిర్మాణానికి అనుకూలంగా ఉంటాయి.

7.అందువలన డెల్టా ప్రాంతంలో జనసాంద్రత ఎక్కువగా నివసిస్తారు.

ఏవేని 4 పాయింట్లు 4x1=4 మా.

(నోట్ :- విద్యార్థులు వ్రాసే ఏ ఇతర సరి అయిన సమాధానానికైన మార్కులు ఇవ్వగలరు.)

సెక్షన్-3

సూచన: 1.క్రింది అన్ని ప్రశ్నలకు సమాధానాములు వ్రాయండి.

2.ప్రతి ప్రశ్నకు 8 మార్కులు. 4x8=32

10.ఎ.క్రింది పేరాను చదివి ప్రశ్నకు సమాధానం వ్రాయండి.

"ఉత్తర భారతదేశ విశాల మైదానం"..........................వీరిని సంస్కృతంలో "జన" అని వారు స్థిరపడిన ప్రాంతాన్ని" జనపదం" అని పిలుస్తారు

ప్రశ్న:1.గంగా సింధు మైదానం సామ్రాజ్యాల స్థాపనకు ఏ విధంగా అనుకూలం అయినది?

జ.1.గంగా సింధు మైదాన ప్రాంతం సారవంతం అయిన నేలలు కలిగి ఉండటం.

2.ఇక్కడ ఎక్కువ వర్షపాతం సంభవించడం.

3.జీవ నదులు ఎక్కువగా ఉండటం.

4.సంవత్సరం పొడవునా నదులలో నీరు ప్రవహించడం.

5.నివాసానికి అత్యంత అనుకూలమైన పరిస్థితులు ఉండటం.

6.పంటలు బాగా పండటం.

7.పై కారణాల వలన గంగా సింధు మైదాన ప్రాంతం సామ్రాజ్యాల స్థాపనకు అనుకూలంగా ఉంటుంది.

ఏవేని 4 పాయింట్లు ప్రతీ పాయింటుకు 2 మార్కులు

(నోట్ :- విద్యార్థులు వ్రాసే ఏ ఇతర సరి అయిన సమాధానానికైన మార్కులు ఇవ్వగలరు.)

11.బి.క్రింది పేరాను చదివి ప్రశ్నకు సమాధానం వ్రాయండి.

"నిప్పును కనుగొనడంతో............చెక్కను గట్టిపరిచి ఉపయోగించడానికి దానిని నిప్పుపై వేడి చేసేవారు.

ప్రశ్న:ఆదిమానవులు నిప్పును కనుగొన్న తర్వాత మానవ పరిణామ క్రమంలో వచ్చిన మార్పులపై వ్యాఖ్యానించుము?

జ.1.పచ్చి మాంసాన్ని మాత్రమే తినే ఆదిమానవుల జీవితంలో "నిప్పు"అనేక మార్పులను తీసుకువచ్చింది.

2.మాంసాన్ని వండి తినడం అనేది ప్రారంభం అయ్యింది.

3. నిప్పు సహాయంతో క్రూర జంతువులు చేసే దాడి నుండి రక్షణ పొందేవారు.

4.గుహలలో వెలుగులు నింపడానికి కూడా వీరికి నిప్పు ఉపయోగపడింది.

5.నిప్పు పై వేడి చేయడం ద్వారా చెక్కలను గట్టి పరిచేవారు.

6.ఈ విధంగా నిప్పు వలన అనేక మార్పులు సాధ్యం అయ్యాయి అని నా అభిప్రాయం.

ఏవేని 4 పాయింట్లు ప్రతీ పాయింటుకు 2 మార్కులు

(నోట్ :- విద్యార్థులు వ్రాసే ఏ ఇతర సరి అయిన సమాధానానికైన మార్కులు ఇవ్వగలరు.)

11.ఎ.ప్రస్తుతం ప్రభుత్వం వృత్తి పనుల వారి మీద ఏవిధంగా పన్నులు వేస్తుంది?మహా జనపదాలలోని పన్నుల విధానం ,ఇదీ ఒకటేనా?

జ.1.నాటి,నేటి పన్నుల విధానం వేరు వేరు.

2.నాడు పన్నులను వస్తు రూపంలో వసూలు చేయగా,నేడు ధన రూపంలో వసూలు చేస్తున్నారు..

3.నాడు గ్రామ పెద్ద పన్నులు వసూలు చేయగా,నేడు ప్రభుత్వ అధికార్లు పన్నులు వసూలు చేస్తున్నారు.

4.నేడు ప్రభుత్వం కొన్ని రకాల వృత్తుల మీద మాత్రమే పన్నులు విధిస్తుంది.

ఏవేని 4 పాయింట్లు ప్రతీ పాయింటుకు 2 మార్కులు

(నోట్ :- విద్యార్థులు వ్రాసే ఏ ఇతర సరి అయిన సమాధానానికైన మార్కులు ఇవ్వగలరు.)

బి.మీ గ్రామంలోని రైతులందరూ ఒకేవిధమైన పంటలు మాత్రమే పండించడం ఒక మంచి ఆలోచనగా మీరు భావిస్తున్నారా?మీ అభిప్రాయాలు తెల్పండి?

జ. 1.ఇది మంచి ఆలోచనగా భావించడం లేదు

2.ఒకే రకమైన పంటను పండిస్తే మనకు కావాల్సిన మిగతా పంటల కోసం వేరే ప్రాంతంపై ఆధారపడాలి.

3.మిగతా ప్రాంతాల వారు కూడా మనలాగే ఆలోచిస్తే తీవ్రమైన సమస్యలు ఎదురు అవుతాయి.

4.అందరూ వాణిజ్య పంటలు పండిస్తే తీవ్ర ఆహార కొరత ఏర్పడుతుంది.

5.అందువలన మన ప్రాంతం యొక్క సౌకర్యాన్ని బట్టి అన్ని రకాల పంటలను రైతులు పండించాలి.

ఏవేని 4 పాయింట్లు ప్రతీ పాయింటుకు 2 మార్కులు

(నోట్ :- విద్యార్థులు వ్రాసే ఏ ఇతర సరి అయిన సమాధానానికైన మార్కులు ఇవ్వగలరు.)

12.ఎ.పట్టిక ప్రశ్నలకు సమాధానములు రాయండి.

1.జ.పర్వతాలు

2.జ.కృష్ణా,గోదావరి

3.జ.పీఠభూమి

4. జ.డెల్టాలు

ప్రతి పాయింటుకు 1 మార్కు.

లేదా

బి.పట్టిక ప్రశ్నలకు సమాధానములు రాయండి

1.జ.నల్లమల కొండలు

2.జ.ప్రకాశం

3.జ.శేషాచలం కొండలు

4.జ.పాపి కొండలు

**ప్రతి పాయింటుకు 1 మార్కు.**

13 ఎ. రౌండ్ చేయబడినవి

13 బి. అండర్ లైన్ చేయబడినవి.

